శక్తి మాసము 22.05.2017

# విస్తారాన్ని సంకీర్ణం చేసే శక్తి

**1. స్వమానము –** నేను కల్పవృక్షానికి మాస్టర్ బీజరూపుడిని.

– కల్పవృక్షానికి బాబా బీజరూపుడు, వారిలో పూర్తి కల్పవృక్షం యొక్క విస్తారము ఇమిడి ఉంది.... అయినప్పటికీ బాబా సార స్వరూపంలో ఉంటారు... నేను కూడా కల్పవృక్షానికి మాస్టర్ బీజరూపుడిని... నేను సృష్టి ఆది మధ్యాంతాలను స్మరణలో పెట్టుకుని నా సార స్వరూపమైన బీజ స్వరూపంలో స్థితి అయి ఉంటాను...

**2. యోగాభ్యాసము –**

1. నేను మనసుకు యజమానిని... రాజును... నేను ఎప్పుడు అనుకుంటే అప్పుడు సేవా విస్తారంలోకి వెళ్ళగలను, అలాగే నా సంకల్పాలను తాబేలు వలె సంకీర్ణమూ చెయ్యగలను... ఇటువంటి అభ్యాసాన్ని పెంచండి...
2. రోజంతటిలో మూడు బిందువులను (ఆత్మ, పరమాత్మ, డ్రామా) కనీసం 10 సార్లు అభ్యాసం చెయ్యండి...
3. ఆత్మను చూస్తే విస్తారాన్ని సంకీర్ణం చేసే శక్తి పెరుగుతుంది కనుక ఆత్మిక శక్తి యొక్క అభ్యాసాన్ని పెంచుకోండి... మీ వద్దకు వచ్చే అందరినీ ఆత్మిక దృష్టితో చూడండి మరియు వ్యవహరించండి...

**3. ధారణ – పెద్ద విషయాన్ని చిన్నదిగా చెయ్యడము**

– కొంతమందికి చిన్న విషయాన్ని పెద్దదిగా చేసే అలవాటు ఉంటుంది. ఈ అలవాటు చాలా నష్టపరుస్తుంది. దీనివలన సమయము, సంకల్పము, శక్తి అన్నీ వృధా అవుతాయి. కనుక ఆవగింజను పర్వతంలా చెయ్యవద్దు. పర్వతమంత పరిస్థితిని కూడా ఆవగింజలా, ఆవగింజను దూదివలె తేలికగా చేసే సంస్కారాన్ని స్వయంలో వికసింపజేయండి.

**4. చింతన –**

– విస్తారాన్ని సంకీర్ణం చెయ్యడము అంటే అర్థము ఏమిటి?
– విస్తారాన్ని సంకీర్ణం చెయ్యడము ఎందుకు అవసరము మరియు దాని మహత్వము ఏమిటి?
– విస్తారాన్ని సంకీర్ణం చెయ్యడము ఎలా? ఇందుకు చెయ్యవలసిన అభ్యాసము ఏమిటి?
– విస్తారాన్ని సంకీర్ణం చెయ్యడము గురించి బాబా చెప్పిన మహావాక్యాలు ఏమిటి?

**5. స్వరాజ్యాధికారుల కొరకు –** ప్రియమైన స్వరాజ్యాధికారుల్లారా! మొదటినుండి మనం మన చార్టులో **'దినచర్య'** మరియు **'యోగము'**ను ఉంచాము. ఇందుకు కారణము – మన దినచర్య మన సంపన్నత మరియు సంపూర్ణతకు మొదటి మెట్టు, పునాది. ఒకవేళ ఇదే బలహీనంగా ఉంటే సంపూర్ణత మన విషయంలో కలగానే మిగిలిపోతుంది. దినచర్యలో హెచ్చుతగ్గులు రావడము కూడా అపవిత్రతయే అని బాబా అన్నారు. కనుక ఈ విషయాన్ని మనం పక్కా చేసుకుని దీనిని లోతుగా జీవితంలోకి తీసుకువద్దాము. అలాగే, యోగంపై శ్రద్ధ ఉంటే సర్వ శక్తులు మన లోపలకు వస్తూ ఉంటాయి, అది ఎదుర్కొనే శక్తి కావచ్చు, విస్తారాన్ని సంకీర్ణం చేసే శక్తి కావచ్చు. కావున, మన యోగం చార్టును కూడా పెంచుకుందాము.